# జల మార్గాలు

తెప్పలు, పడవలు, ఓడల : తొలిదినాల్లో దుంగలను తెప్పలనువుపయోగించి మధ్యధర సముద్రజలాల్లో చేపలు పట్టేవారు; కొద్దిదూరం ప్రయాణిస్తుండేవారు. ఐగుప్తులోని నైలునది వెంబడి చెట్లు అరుదు గనుక ఐగుప్తు ప్రజలు రెల్లుతో (లేక, పేముతో చిన్న చిన్న తెప్పలను (దోనెలను) చేసుకొనేవారు. తర్వాత కాలంలో ఈ తెప్పల నుంచే పడవలు ఆవిర్భవించాయి. ఈ రెల్లు తెప్పలు (దోనెల) క్రీ.పూ 3500 నాటికే వాడుకుల వున్నాయి. కాలక్రమేపీకలప నుపయోగించి పడవలను (నావలను) నిర్యంచడం మొదలైంది. ఐగుప్తు చరిత్రన పరిశీలించి నట్లయితే, నైలునదిలో వర్తకం ప్రజాజీవనం పడవలతో ముడిపడివున్నాయని తెలుస్తుంది. ఐగుప్తులో నైలునది ప్రధాన జలమార్గం.

మధ్యధరా సముద్రంలోనూ ఏగియన్ సముద్రంలోనూ ప్రయాణం కొరకు సరకుల రవాణాకు పెద్ద పెద్ద ఓడల నుపయోగించేవారు. తెడ్లను వుపయోగించి పడవలన నడిపేవారు. ఒక మాదిరి పడవల్లో పదేసిమంది సరంగులు వుండేవరు. మొదట్లో పగటి వేళల్లో అది కూడ తీరప్రాంతాల్లోని రేపు పట్టణాల్లో మజిలీ చేసేవారు. మధ్యధరా సముద్రంలోనూ అరేబియా కయ్య తీరం వెంబడి, పర్షియా సింధూశాఖలోనూ, హిందూ మహాసముద్రంలోనూ, భారతదేశం వరకు నాటి వర్తకం ప్రయాణం వ్యాపించయి. ఫేనీకేవారు సముద్ర ప్రయాణానికి పెట్టింది పేరు. నక్షత్ర గమనాన్ని అనుసరించి ఓడలను నడపడంలో ఆద్యులు ఫేనీకేవారే. ఫేనీకే వాసులు (ప్రధానంగా తూరు) మధ్యధరాసముద్రం మీద యించుమించు జిబ్రాల్టర్ వరకు అట్లాంటిక్ సముద్ర తీర ప్రాంతాలైన స్పెయిను ఉత్తర ఆఫ్రికాల వరకు ప్రయాణం వేశారు. క్రీ.పూ. 2000-1000 మధ్య కాలంలో మధ్యధరసముద్రంలో నౌకయానం బాగా వాడుకలోనికి వచ్చింది. క్రేతు వాసులైన మినోయన్లు గ్రీకులు సిరియన్లు ఫేనీకేవాసులు వ్యాపారనౌకలను నిర్మించారు. తమను తాము శత్రువుల నుంచి కాపాడుకోడానికి వీరు యుద్ధనౌకలను కూడ నిర్మించారు. హెబ్రీయులు ఐగుప్తును విడిచిపెట్టి కనానులో స్థిరపడిన తర్వాత కొంతకాలానికి సముద్ర ప్రయాణానికి పేరు మోసిన ఫేనీకేయులు ఐగుప్తు పై దాడి చేశారు.

కనాను దేశం ఇశ్రాయేలీయుల ఆధిపత్యంలో వున్న కాలంలో (క్రీ.పూ 1030-586) ఫేనీకేయులు గ్రీకులు అష్షూరువారు రెండు లేక మూడు అంతస్థులు వున్న వ్యాపార నౌకలను యుద్ధనౌకలను కూడ నిర్మించారు. ఓడల్లో నావికుల సరంగులు వుండేవారు. ఒక మాదిరి ఓడల ఒక వైపునే సుమారు ఎనిమిదిమంది నావికులు వుండేవారు.

అదే పెద్ద ఓడ అయినట్లయితే సుమారు అరవైమంది నావికులు వుండేవారు. ఎసోన్గెబెరు వద్ద ఇశ్రాయేలు రాజైన సొలోమోను కూడ ఓడలను నిర్మించాడు (1 రాజుల 9:26-28; 2 దిన 8:17,18). ఈ ఓడల్లోనే ఓఫీరు దేశానికి ఎగుమతులు దిగుమతులు జరుగుతుండేవి. మధ్యధరా సముద్రతీరంలో ఇశ్రాయేలుకు రేవు పట్టణలు లేని కారణంగా ఇశ్రాయేలీయులు నౌకాయానంలో అంతగా ఆసక్తి చూపలేదు. వర్తకం కొరకు ప్రయాణం కొరకు వీరు ఎక్కువగా యితర దేశాలమీదే ఆధారపడేవారు.

చిన్నపడవలు, చేపలు పట్టే నావలు: విశేషించి రోమన్ కాలంలో చిన్న చిన్న పడవలు గలిలయ సరస్సు చుట్టూ వున్న ప్రజల ఆర్థికావసరతలకు తప్పని సరి అయ్యాయి. గలిలయ సరస్సుల యేసు కాలంనాటి పడవ శిథిలాలను పురావస్త పరిశోధకులు కనుగొన్నారు. యిలాంటి చిన్న పడవలనే యేసు కాలంలో చేపలు పట్టడానికి ప్రయాణం చేయడానికి వుపయోగించేవారు. వీటి ప్రస్తావనే సువార్తల్లో మనకు కన్పిస్తుంది(మత్తయి 14:22; మార్కు 1:19 ; లూకా 5:2; యోహాను 6:19). అపొస్తలుడైన పౌలు రోమా పట్టణానికి ప్రయాణం చేసిన సందర్భం మినహా పెద్ద పెద్ద నౌకల ప్రస్తావన క్రొత్త నిబంధనలో ఎక్కడా కన్పించదు (అ.కా. 20:38; 21:6; 27:2; 28:11). సుదూర ప్రాంతాలకు సరకులు తీసుకొనివెళ్లే వ్యాపారనౌకల్లో పౌలు వంటి ప్రయాణికులు వెళ్లడం కద్దు (అ.కా. 21:1-3; 27:10). రోమాన్ కాలంలో అలెగ్జాండ్రియ నుంచి ఇటలీలోని రోమా పట్టణానికి ధాన్యాన్ని తీసకరావడానికి ప్రత్యేకించి ధాన్యపు నౌకలు వుండేవి. స్థలం వున్నట్లయితే, వీటిలో ప్రయాణికులు వెళ్లడం కద్దు.

## ప్రయాణపు అవసరతలు

పుణ్యయాత్రలు : పండుగల నాచరించడానికి ఆరాధనకొరకుషిలోహు దాను బేతేలు యెరూషలేం వంటి పవిత్ర స్థలాలకు ఇశ్రాయేలీయులు యాత్రలు చేస్తుండేవారు (1 సమూ 1; 1 రాజులు 12:26-33; 2 రాజులు 10:18-24; ఆమోసు 5:4,5). యెహోషువ ఇశ్రాయేలీయులను షెకెము వద్ద సమావేశపరచాడు (యెహోషువ 24). సొలొమోను రాజు తాను యెహోవా కొరకు నిర్మించిన దేవాలయాన్ని ప్రతిష్ఠించడానికి పర్ణశాలల పండుగ.